



EVENING EDITION

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

4PM
www.suryaa.com
గురువారం
16-01-2025
పేజీలు: 02




## తక్కువ ధర ఎక్కువ నిడివితో పుష్ప 2

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ హీరోగా రష్మిక మందన్నా హీరోయిన్ గా దర్శకుడు సుకుమార్ తెరకెక్కించిన భారీ చిత్రం "పుష్ప 2 ది రూల్" కోసం అందరికీ తెలిసిందే. మరి ఈ చిత్రం రికార్డు వసూళ్లతో అదరగొట్టి ఇండియన్ సినిమా ఇండస్ట్రీ హిట్ గా నిలిచింది. అలాగే అల్లు అర్జున్ పాన్ ఇండియా క్రేజ్ అంటే ఏంటో కూడా ఈ సినిమా చూపించింది. మరి ఈ సినిమాపై మేకర్స్ కొన్ని రోజులు కితమే మళ్ళీ అదనపు నిడివితో థియేటర్స్ లో సందడి చేసేందుకు సిద్ధం అవుతుంది అని కన్ఫర్మ్ చేశారు. ఇలా రేపు జనవరి 17 నుంచి అదనంగా 20 నిమిషాల నిడివితో వస్తుండగా దీనికి తక్కువ ధరలు పెడతాం అని చెప్పకొచ్చారు. ఇలా ఆల్రెడీ తక్కువ ధరల్ని ఫిక్స్ చేశారు. సింగిల్ స్క్రీన్స్ లో అయితే మేకర్స్ గరిష్టంగా 112 రూపాయలు పెట్టగా మల్టీప్లెక్స్ లలో 150 గా పెట్టి రిలీజ్ చేస్తున్నారు. మరి ఇంట్రెస్టింగ్ గా తెలుగు స్టేట్స్ లో సింగిల్ స్క్రీన్స్ లో మళ్ళీ సాలిడ్ బుకింగ్స్ ఈ చిత్రానికి కనిపిస్తుండడం విశేషం. మరి ఈ అదనపు నిడివి కోసం కూడా అభిమానులు ఆసక్తిగా ఉన్నారని చెప్పొచ్చు.

## రేపు ఏపీ క్యాబినెట్ భేటీ

సీఎం చంద్రబాబు అధ్యక్షతన రేపు ఉ.11 గంటలకు రాష్ట్ర మంత్రివర్గం సమావేశం కానుంది. తల్లికి వందనం, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, రైతు భరోసా హామీల అమలుపై మంత్రులు చర్చించనున్నారు. అలాగే పలు కంపెనీలకు భూముల కేటాయింపునకు ఆమోద ముద్ర వేసే అవకాశమున్నట్లు సమాచారం.

## గిరిజన రైతులకు గుడ్ న్యూస్

'ఇందిరమ్మ జలప్రభ స్కీమ్'లో భాగంగా గిరిజన రైతులకు రాష్ట్ర ప్రభుత్వం 100% సబ్సిడీతో సోలార్ పంపుసెట్లు ఇవ్వనుంది. ఫారెస్ట్ రైట్స్ యాక్ట్ కింద 4 ఎకరాల్లోపు భూములు సాగు చేస్తున్న 2.30లక్షల మందికి బోరు వేసేందుకు, మోటార్‌కు అయ్యే ఖర్చును అందించనుంది. ఒక్కో రైతు యూనిట్ కాస్ట్ ₹6Lగా నిర్ణయించింది. ఈ స్కీమ్ దశల వారీగా అమలు కానుండగా బడ్జెట్‌లో నిధులు కేటాయించనుంది. కేంద్రం నుంచి 40% నిధులు రానున్నాయి.

## ప్రభుత్వ ఉద్యోగులకు గుడ్ న్యూస్

కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఎల్టీసీ(లీవ్ ట్రావెల్ కన్సెషన్) స్కీమ్ కింద ప్రీమియం రైళ్లలోనూ ప్రయాణించే వెసులుబాటును కేంద్రం కల్పించింది. తేజస్, వందే భారత్, హంసఫర్ వంటి ఎక్స్‌ప్రెస్ రైళ్లలో ప్రయాణించేందుకు అనుమతిచ్చింది. దీని ప్రకారం ప్రభుత్వ సంస్థల ఉద్యోగులు ప్రయాణ సమయంలో వేతనంతో కూడిన సెలవుతో పాటు టికెట్ ఖర్చులకు రీయింబర్స్‌మెంట్ పొందవచ్చు.

## తెలంగాణకు టైగర్ బీర్లు?

రాష్ట్రంలో త్వరలోనే సింగపూర్‌కు చెందిన ప్రముఖ బ్రాండ్ అయిన టైగర్ బీర్లు రాబోతున్నట్టు సమాచారం. టైగర్ బ్రాండ్‌తో ఉన్న బీర్లు సింగపూర్‌లో చాలా ఫేమస్. రాష్ట్రంలో ఇటీవల కాలంలో యూబీ గ్రూప్‌నకు చెందిన కింగ్‌ఫిషర్ సహా వివిధ బ్రాండ్ల కంపెనీలు రాష్ట్రప్రభుత్వ తీరుపై విసుగెత్తి తాము తెలంగాణకు బీర్ల సరఫరాను నిలిపివేస్తామని ప్రకటించింది. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం కింగ్‌ఫిషర్ వంటి బ్రాండ్ల స్థానంలో కొత్త బ్రాండ్లను తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్నట్టు సమాచారం. దీనిపై ఇప్పటికే సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో జరిగిన ఉన్నతస్థాయి సమీక్షలో అనేక ప్రతిపాదనలు వచ్చినట్టు తెలిసింది. ఆంధ్రప్రదేశ్ తరహాలో కొత్త బ్రాండ్లను తీసుకొచ్చే అంశంపై చర్చ జరిగినట్టు తెలుస్తున్నది.




## బాలీవుడ్ హీరో సైఫ్ అలీఖాన్‌పై

# మర్డర్ అటెంప్ట్

### సైఫ్ అలీఖాన్‌పై కత్తులతో దాడి చేసిన దుండగులు

### ముంబైలోని ఇంట్లో తెల్లవారుజామున 2 గంటలకు ఘటన

### సైఫ్ అలీఖాన్‌కు తీవ్ర గాయాలు

### లీలావతి ఆస్పత్రిలో కొనసాగుతున్న చికిత్స

బాలీవుడ్ ప్రముఖ సైఫ్ అలీఖాన్ ఇంట్లోకి చొరబడిన దుండగులు అతనిపై కత్తితో దాడికి పాల్పడ్డారు. ఈ ఘటనలో సైఫ్ కు ఆరు చోట్ల తీవ్ర గాయాలయ్యాయి. అయితే ఈ దాడి జరిగిన సమయంలో ఇంట్లో సైఫ్ అలీఖాన్ ఒక్కడే ఉన్నాడని తెలుస్తోంది. కరీనా కపూర్ బుధవారం (జనవరి 15) రాత్రి కరిష్మా కపూర్, సోనమ్ కపూర్, రియా కపూర్‌లతో కలిసి ఓ పార్టీకి వెళ్లింది. కరీనా కపూర్ కూడా సోషల్ మీడియాలో పార్టీ చేస్తున్న ఫోటోను షేర్ చేసింది. దానికి 'గర్ల్స్' నైట్ ఇన్' అని క్యాప్షన్ పెట్టింది. కాబట్టి దాడి జరిగినప్పుడు ఆమె ఇంట్లో లేదని తెలుస్తోంది. ఒక వేళ ఇంట్లోనే ఉండి ఉంటే సైఫ్ తో పాటు కరీనాకు కూడా ముప్పు ఏర్పడి ఉండేది. కాగా గురువారం (జనవరి 16) తెల్లవారుజామున 3 నుంచి 4 గంటల ప్రాంతంలో సైఫ్ ఇంట్లో చోరీ యత్నం జరిగింది. ప్రస్తుతం నిందితుడి కోసం పోలీసులు గాలిస్తున్నారు. సైఫ్ అలీఖాన్ ఇల్లు, పరిసర ప్రాంతాల్లోని సీసీటీవీ ఫుటేజీలను పోలీసులు పరిశీలిస్తున్నారు. ముంబైలోని బాంద్రాలోని సైఫ్ అలీఖాన్ ఇంట్లోకి తెల్లవారుజామున ఓ దొంగ ప్రవేశించాడు. అతడి రాకను తెలుసుకున్న ఇంటి పని మనుషులు పట్టుకునేందుకు ప్రయత్నించారు. ఈ గొడవతో సైఫ్ అలీఖాన్ లేచి అక్కడికి చేరుకున్నాడు. ఆపై అడ్డుకునేందుకు వెళ్లిన సైఫ్‌పై దొంగ దాడి చేశాడు. దీంతో నటుడి వీపు భాగంతో పాటు ఆరు చోట్ల తీవ్ర గాయాలయ్యాయి. సైఫ్ అలీఖాన్ పరిస్థితి కాస్త విషమంగా ఉన్నట్లు సమాచారం. వీపు ఎముక దగ్గర లోతైన గాయం కావడంతో వైద్యులు శస్త్ర చికిత్స చేస్తున్నారు. మరోవైపు సైఫ్ అలీఖాన్ త్వరగా



కోలుకోవాలని ఆయన అభిమానులు ఆకాంక్షిస్తున్నారు. ముంబైలోని లీలావతి ఆసుపత్రిలో సైఫ్ అలీఖాన్‌కు శస్త్రచికిత్స జరిగింది. సైఫ్ అలీఖాన్‌పై కత్తితో దాడి చేసిన కేసులో ఇంటి పనివాళ్లపై కూడా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. నటుడి ఇంటికి రెండు ద్వారాలు ఉన్నాయి. 4 గార్డులు పనిచేస్తున్నారు. అయితే ఆ దొంగ ఎలా వచ్చాడన్న ప్రశ్న తలెత్తుతోంది. ఇంట్లో ఎవరైనా సహాయం చేశారా అనే ప్రశ్న కూడా ఉంది. ఈ కేసును విచారించేందుకు ముంబై పోలీసులు 7 బృందాలను ఏర్పాటు చేశారు. వివిధ కోణాల్లో విచారణ కొనసాగుతోంది.

ఫ్యామిలీ అంతా సేఫ్‌గా ఉన్నారు.. దాడి ఘటనపై కరీనా టీమ్ స్పందన బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్‌పై గుర్తుతెలియని వ్యక్తి దాడికి పాల్పడిన విషయం తెలిసిందే. ఈ దాడిలో నటుడి ఒంటిపై ఆరుచోట్ల గాయాలయ్యాయి. ముంబైలోని లీలావతి ఆసుపత్రిలో సైఫ్‌కు చికిత్స అందిస్తున్నారు. ఈ నేపథ్యంలో దాడి ఘటనపై సైఫ్ భార్య, బాలీవుడ్ స్టార్ నటి కరీనా కపూర్ టీమ్ స్పందించింది. ఈ దాడిలో సైఫ్ చేతికి గాయం అయ్యింది. ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. కుటుంబంలోని మిగిలినవారు అంతా సేఫ్‌గానే ఉన్నారు' అని పేర్కొంది.

### మూడు రోజుల్లో 6 కోట్ల మంది..

## మహా కుంభమేళాకు పోటెత్తిన భక్తులు



ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో మహా కుంభమేళాకు భక్తులు పోటెత్తుతున్నారు. త్రివేణీ సంగమంలో స్నానాలు చేసేందుకు ప్రపంచం నలుమూలల నుంచి అంచనాలకు మించి తరలివస్తున్నారు. మూడు రోజుల్లోనే 6 కోట్ల మందికిపైగా పుణ్య స్నానాలు ఆచరించారు. ఒక్క మకర సంక్రాంతి రోజునే (మంగళవారం) 3.5 కోట్ల మందికిపైగా వచ్చినట్లు ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ప్రకటించింది. సంక్రాంతి సందర్భంగా అఖాడాలు, ఆధ్యాత్మిక పీఠాల అధిపతులు, నాగా సాధువులు, సంతులు తొలి రాజస్నానం (షాహి స్నాన్)లో పాల్గొన్నారు. తెల్లవారుజామున 3 గంటలకు శ్రీ పంచాయతీ అఖాడా మహానిర్వాణీ, శ్రీ శంభు పంచాయతీ అటల్ అఖాఖా సాధువులు త్రివేణీ సంగమంలో తొలి స్నానాలు ఆచరించారు. వారిపై రాష్ట్ర ప్రభుత్వం హెలికాప్టర్ నుంచి పుష్పవర్షం కురిపించింది. కాగా, తొలిరోజైన సోమవారం 1.65 కోట్ల మందికిపైగా పుష్య పూర్ణిమ స్నానాలు ఆచరించిన విషయం తెలిసిందే. మంగళవారం 3.5 కోట్లు, బుధవారం కూడా సుమారు కోటి మంది మంది దాకా భక్తులు త్రివేణి సంగమానికి వచ్చినట్లు అధికారులు వెల్లడించారు. ఇక అత్యంత కీలకమైన మౌనీ అమావాస్య అయిన జనవరి 29న రానుంది. ఆ రోజు ఏకంగా 10 కోట్ల మంది కంటే అధికంగా భక్తులు వస్తారని ప్రభుత్వం అంచనా వేస్తున్నది. ఈ నేపథ్యంలో అందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేయాలని అధికారులను సీఎం యోగీ ఆదిత్యనాథ్ ఆదేశించారు.



## హాట్ లుక్‌లో నిక్కీ

మోడల్ గా కెరీర్ ప్రారంభించిన అతి కొద్ది కాలంలోనే నిక్కీ తంబోలి చీకటిగదిలో చితక్కొట్టుడు సినిమాలో హీరోయిన్ గా అవకాశం దక్కించుకుంది. మొదటి సినిమానే బోల్డ్ సినిమాను ఎంచుకున్నా ఆమెకు కాలం మాత్రం కలిసి రాలేదు అనే చెప్పాలి. అయినా తెలుగు-తమిళ కాంచన 3, తెలుగులో తిప్పరా మీసం వంటి సినిమాల్లో నటించింది. ఇలామూడు సినిమాలు కూడా కలిసి రాకపోవడంతో హిందీ వైపు ఆమె దృష్టి సారించింది. అలా ఆమె హిందీ బిగ్ బాస్ సీజన్ 14లో కూడా మెరిసింది. ఒకరకంగా ఆమెకు అక్కడే మంచి క్రేజ్ దక్కింది. ప్రస్తుతం ఒక పక్క మ్యూజిక్ వీడియోలు చేస్తూనే మరోపక్క ఆమె సోషల్ మీడియాలో అందాల ఆరబోతకు ఆసక్తి చూపిస్తోంది. తాజాగా తన ఎద అందాలను ఆరబోస్తూ నిక్కీ తంబోలీ షేర్ చేసిన ఫోటోలు మీ కోసం.



సొంత కారు, ఇల్లు లేదు.. ఆస్తుల వివరాలు

## ప్రకటించిన కేజ్రీవాల్

ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ న్యూ ఢిల్లీ స్థానానికి నామినేషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా తన ఆస్తుల వివరాలను వెల్లడించారు. తనకు సొంతంగా ఇల్లు, కారు లేదని కేజ్రీ ప్రకటించారు. తాను 14 క్రిమినల్ కేసులను ఎదుర్కొంటున్నట్లు వెల్లడించారు. తనకు మొత్తం రూ.1.73 కోట్ల ఆస్తులు ఉన్నట్లు అఫిడవిట్‌లో కేజ్రీవాల్ పేర్కొన్నారు. ప్రస్తుతం తన చేతిలో రూ.40,000 నగదు, తన భార్య సునీత కేజ్రీవాల్ చేతిలో రూ.32,000 నగదు ఉన్నట్లు తెలిపారు. అదేవిధంగా తన భార్య సునీత మొత్తం ఆస్తుల విలువ రూ.2.5 కోట్లుగా పేర్కొన్నారు. అందులో రూ.25 లక్షల విలువైన 320 గ్రాముల బంగారంతోపాటు రూ.92 వేల విలువైన కేజీ వెంటి ఉన్నట్లు వెల్లడించారు.


## లారీనిని ఢీ కొట్టిన కారు ఇద్దరు మృతి

యాదాద్రి భువనగిరి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. లారీని కారు ఢీ కొట్టడంతో ఇద్దరు మృతి చెందగా మరో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. ఈ విషాదకర సంఘటన రాయగిరి దగ్గర హైవేపై చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే..లారీని వెనుక నుంచి కారు ఢీ కొట్టిటడంతో ఈ ప్రమాదం జరిగింది. ప్రమాదంలో తల్లీ కూతురు అక్కడికక్కడే మృతి చెందారు. గమనించిన స్థానికులు క్షతగాత్రులను వెంటనే హాస్పిటల్‌కు తరలించారు. మృతులు వరంగల్ జిల్లా కేసముద్రం వాసులుగా గుర్తించారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## తిరుమలలో విషాదం.. మూడేళ్ల బాలుడి మృతి

తిరుమలలో విషాదం చోటు చేసుకుంది. బస్టాండ్ సమీపంలో పద్మనాభ నిలయం భవనంపై రెండో అంతస్తు నుంచి కింద పడి మూడేళ్ల బాలుడు మరణించాడు. నిన్న సాయంత్రం ఈ ఘటన జరిగింది. స్వామివారి దర్శనం కోసం కడపకు చెందిన శ్రీనివాసులు ఫ్యామిలీతో తిరుమలలోని పద్మనాభ నిలయానికి వచ్చారు. అతని రెండో కుమారుడు సాత్విక్(3) ఆడుకుంటూ వెళ్లి కిందపడటంతో తీవ్ర గాయాలయ్యాయి.

నేటి దినపత్రిక సూర్య www.suryaa.com EVENING EDITION 4PM



## తమిళ, కన్నడలో అవకాశాలు

'బేబీ' చిత్రం కథానాయిక వైష్ణవి చైతన్య కెరీర్‌ను మలుపుతిప్పింది. ఈ సినిమాలో ఆమె అభినయానికి మంచి ప్రశంసలు దక్కాయి. ఉత్తమ నటిగా ఫిల్మ్‌ఫేర్ అవార్డు వరించింది. ప్రస్తుతం సినిమాల ఎంపికలో సెలెక్టివ్‌గా ఉంటూ కథాబలమున్న చిత్రాలనే అంగీకరిస్తున్నది వైష్ణవి చైతన్య. ప్రస్తుతం ఈ భామ తెలుగులో సిద్ధు జొన్నలగడ్డ సరసన 'జాక్' చిత్రంలో నటిస్తున్నది. మరికొన్ని పెద్ద చిత్రాలు చర్చల దశలో ఉన్నాయి. తాజా సమాచారం ప్రకారం ఈ సొగసరికి తమిళం, కన్నడ ఇండస్ట్రీల నుంచి కూడా భారీ ఆఫర్లొస్తున్నట్లు తెలిసింది. అక్కడ రెండు చిత్రాలకు ఆమె సైన్ చేశారని సమాచారం. ఈ ఏడాది తెలుగుతో పాటు తమిళ, కన్నడ భాషల్లో కూడా మంచి విజయాలను సొంతం చేసుకుంటానని ధీమా వ్యక్తం చేస్తున్నది వైష్ణవి చైతన్య. సోషల్‌మీడియాలో ఎప్పుడూ యాక్టివ్‌గా ఉంటూ అభిమానులతో తన సినిమాలకు సంబంధించిన విశేషాలను పంచుకుంటుంది వైష్ణవి చైతన్య. తాజాగా ఈ భామ ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసిన ఫొటోలు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. ఈ కొత్త ఏడాది నటిగా తనను మరో మెట్టెక్కిస్తుందనే నమ్మకంతో ఉంది వైష్ణవి చైతన్య.

# అమెరికా సంస్థ హిండెన్‌బర్గ్ రీసెర్చ్ రద్దు

అదానీ గ్రూప్‌తో సహా పలు వ్యాపార సంస్థలను లక్ష్యంగా చేసుకున్న అమెరికాకు చెందిన షార్ట్ సెల్లర్ హిండెన్‌బర్గ్ రీసెర్చ్ రద్దు చేస్తున్నట్లు వ్యవస్థాపకుడు నాథన్ ఆండర్సన్ తెలిపారు. గౌతమ్ అదానీని వేల కోట్ల డాలర్లు మోసగించిన అమెరికా షార్ట్ సెల్లింగ్ సంస్థ హిండెన్‌బర్గ్ రీసెర్చ్ మూతపడింది. ఈ విషయాన్ని స్వయంగా కంపెనీ వ్యవస్థాపకుడు నాథన్ ఆండర్సన్ ప్రకటించారు. 2023 సంవత్సరం మొదటి నెలలో, హిండెన్‌బర్గ్ రీసెర్చ్ అదానీ గ్రూప్‌పై ఒక నివేదికను ప్రచురించింది. ఈ నివేదికలో అదానీ గ్రూప్‌తో సంబంధం ఉన్న కంపెనీలపై అనేక ఆరోపణలు వచ్చాయి. ఆ సమయంలో గౌతమ్ అదానీ ప్రపంచంలోని నాల్గవ సంపన్న వ్యక్తి. ఈ నివేదిక తర్వాత, అదానీ గ్రూప్ కంపెనీల షేర్లు 80% పడిపోయాయి. హిండెన్‌బర్గ్ యొక్క ఈ నివేదిక రాజకీయ వర్గాల్లో కూడా చాలా వేడిని కలిగించింది. అయితే ఈ ఆరోపణలను అదానీ గ్రూప్ పూర్తిగా తోసిపుచ్చింది. తర్వాత సెబీ విచారణలో కూడా ఏమీ తేలలేదు. ఆరోపణలు నిజం కాకపోవడంతో అదానీ గ్రూప్ కంపెనీల షేర్లు మళ్లీ పెరిగాయి. హిండెన్‌బర్గ్ నివేదికను గ్రూపును అస్థిరపరిచేందుకు మాత్రమే కాకుండా రాజకీయంగా భారతదేశాన్ని అప్రతిష్టపాలు చేసేందుకు తీసుకొచ్చారని గౌతమ్ అదానీ అన్నారు. అయితే, కంపెనీని మూసివేయడానికి గల కారణాలను ఆండర్సన్ వెల్లడించలేదు. కాగా, డొనాల్డ్ ట్రంప్ జనవరి 20న అమెరికా అధ్యక్షుడిగా తిరిగి వస్తున్న తరుణంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఆండర్సన్ తన పోస్ట్‌లో కంపెనీ ప్రయాణం మరియు పోరాటాల గురించి చెప్పాడు. హిండెన్‌బర్గ్ రీసెర్చ్ మూడు వ్యాజ్యాలు




మరియు ఆర్థిక సవాళ్లను కూడా ఎదుర్కొంది. హిండెన్‌బర్గ్ అభివృద్ధి చేసిన పరిశోధన, ప్రక్రియలను ఓపెన్ సోర్స్ చేసే ప్రణాళికలను కూడా ఆండర్సన్ పంచుకున్నారు.హిండెన్‌బర్గ్ 2022లో అదానీ గ్రూప్‌ను లక్ష్యంగా చేసుకుంది. దేశంలోని మూడవ అతిపెద్ద పారిశ్రామిక సంస్థ అయిన అదానీ గ్రూప్ గురించి ఒక నివేదికను బయటపెట్టారు నాథన్ అండర్సన్. అదానీ గ్రూప్ అబద్ధం తప్ప మరేమీ కాదు, భారతదేశంపై గణన దాడులు అంటూ పేర్కొంది. అయితే ఈ విషయంలో సుప్రీం కోర్టు సైతం అదానీ గ్రూప్‌నకు క్లీన్ చిట్ ఇచ్చింది. దీంతో జనవరి 2023లో హిండెన్‌బర్గ్ రీసెర్చ్ పేరు భారతదేశంలో వెలుగులోకి వచ్చింది. ఇందులో షేర్ల ధర ట్యాంపరింగ్‌తో పాటు గ్రూప్‌పై పలు ఆరోపణలు వచ్చాయి. గ్రూప్ ఈ ఆరోపణలను ఖండించింది కానీ ఇది అదానీ గ్రూప్ షేర్లలో భారీ పతనానికి దారితీసింది. అయితే, అప్పటి నుండి గ్రూప్ ఈ నష్టాన్ని చాలా వరకు తిరిగి పొందింది. హిండెన్‌బర్గ్ రీసెర్చ్‌ను మూసివేయాలనే నిర్ణయానికి సంబంధించి, ఆండర్సన్ కో మాట్లాడుతూ, 'ప్రత్యేకమైన విషయం ఏమీ లేదు - నిర్దిష్ట ప్రమాదం లేదు, ఆరోగ్య సమస్య లేదు. పెద్ద వ్యక్తిగత సమస్య లేదు.
ఒక నిర్దిష్ట సమయంలో విజయవంతమైన కెరీర్ స్వార్థపూరిత చర్యగా మారుతుందని భావిస్తున్నానన్నారు. తన వ్యక్తిగత కెరీర్‌లో ఎన్నో త్యాగాలు చేయాల్సి వచ్చిందన్నారు. అయినప్పటికీ హిండెన్‌బర్గ్ రీసెర్చ్‌ను మూసివేస్తున్నట్లు ప్రకటించారు.

### కేరళలో పూజారి సజీవ సమాధి..
## మృతదేహాన్ని వెలికితీసిన పోలీసులు

కేరళలోని ఆలయ పూజారి గోపన్ స్వామి.. ఇటీవల సజీవ సమాధి అయ్యారు. అయితే ఆ పూజారి మృతదేహాన్ని ఇవాళ సమాధి నుంచి పోలీసులు వెలికితీశారు. తిరువనంతపురం జిల్లాలోని నెయ్యటింకర గ్రామంలో ఆ పూజారి సమాధి అయినట్లు కుటుంబసభ్యులు చెబుతున్నారు. పూజారి సజీవ సమాధి అయినట్లు జనవరి 10వ తేదీన పోస్టర్లు వెలిశాయి. దీంతో గ్రామస్థులు ఆ సమాధిపై అనుమానాలు వ్యక్తం చేశారు. గోపన్ స్వామి కోరిక మేరకు సమాధి కట్టినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. కానీ గ్రామస్థులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసును పోలీసులు నమోదు చేశారు. ఇవాళ భారీ సంఖ్యలో పోలీసులు ఆ సమాధి వద్దకు వచ్చి .. దాంట్లో నుంచి శవాన్ని బయటకు తీశారు. కూర్చుని ఉన్న పూజారి దేహాన్ని.. పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. మృతదేహాన్ని వెలికి తీయరాదు అని కుటుంబం వేడుకున్నా.. కేరళ హైకోర్టు ఆదేశాల ప్రకారం సమాధి నుంచి పూజారి శవాన్ని బయటకు తీశారు. ఫోరెన్సిక్, వేలిముద్ర నిపుణులు సమాధి సైట్ వద్దకు చేరుకున్నారు. అనుమానిత మృతి, వ్యక్తుల అదృశ్యం అటాంటి కేసుల్లో దర్యాప్తు సంస్థలు విచారణ చేపట్టవచ్చు అని జస్టిస్ సీఎస్ డయాస్ తెలిపారు. జనవరి 9వ తేదీన రాత్రి తన తండ్రి సజీవ సమాధి అయినట్లు రాజసేనన్ తెలిపారు. ప్రైవేటుగా ఆ కార్యక్రమాన్ని నిర్వహించాలని, పబ్లిక్‌గా చేయవద్దు అని ఆదేశించినట్లు చెప్పారు.

## జాతరలో 2.5 కిలోల నూనె తాగిన మహిళ

కామదేవ్ జాతరలో ఒక ముఖ్యమైన అంశం ఏమిటంటే, పండుగ ఆచారాలలో భాగంగా మహిళలు 2.5 కిలోల నూనె తాగుతారు. ఈ ఆచారం వారి కలలను నెరవేర్చడంలో సహాయపడుతుందని మరియు వారి జీవితంలో సానుకూల మార్పులను తీసుకువస్తుందని ఆదివాసీలు నమ్ముతారు, అందుకే దీనిని ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి నిర్వహిస్తారు. ఆదిలాబాద్ జిల్లా నార్నూర్‌లో సంక్రాంతికి జరుపుకునే తమ ఆరాధ్య దైవం ఖాందేవుని జాతరను ఘనంగా జరుపుకున్న తొడసం వంశస్థులు, ఆనవాయితీగా వస్తున్న ఆచారం ప్రకారం జాతరలో రెండున్నర కిలోల నువ్వుల నూనెను తాగిన నాగుబాయి చందు అనే మహిళ.



## బ్యాక్ టూ హైదరాబాద్

సక్రాంతి పర్వదినం ముగయడంతో సొంతూళ్లకు వెళ్లిన వారంతా తిరుగు ప్రయాణమయ్యారు. ఏపీ నుంచి ప్రజలు హైదరాబాద్‌కు బయలుదేరారు. దీంతో రెండు తెలుగు రాష్ట్రాల నుంచి హైదరాబాద్‌కు వచ్చే అన్ని ప్రధాన రహదారులు వాహనాలతో కిక్కిరిసిపోయాయి. వాహనాల రద్దీకారణంగా టోల్‌గేట్ల వద్ద భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. నల్లగొండ జిల్లాలోని కొర్లపాడు టోల్‌ప్లాజా వద్ద వాహనాల రద్దీ నెలకొంది. సర్వర్లు, స్కానర్లు పని చేయకపోవడంతో గేట్లు ఓపెన్ కాక వాహనాలు బారులు తీరాయి. టోల్ సిబ్బంది హ్యాండ్ గన్స్‌తో స్కాన్ చేస్తుండటంతో వాహనాలు నెమ్మదిగా కదులుతుండటంతో తీవ్ర రద్దీ నెలకొంటున్నది. హైదరాబాద్ — విజయవాడ రహదారిపై ట్రాఫిక్‌ను పోలీసులు నియంత్రిస్తున్నారు.

## ఈడీ విచారణకు హాజరైన కేటీఆర్

ఫార్ములా-ఈ కార్ రేస్ వ్యవహారంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఈడీ విచారణకు హాజరయ్యారు. గచ్చిబౌలిలోని తన నివాసం నుంచి ఉదయం 10 గంటలకు బయల్దేరిన కేటీఆర్.. బషీర్‌బాగ్‌లోని ఈడీ ఆఫీస్‌కు చేరుకున్నారు. ఈ నేపథ్యంలో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. కాగా, ఈ నెల 7న విచారణకు కేటీఆర్ హాజరవాల్సి ఉన్నది. అయితే ఏసీబీ కేసును కొట్టివేయాలని దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌పై హైకోర్టు తీర్పును రిజర్వు చేసిన నేపథ్యంలో.. తీర్పు వచ్చేవరకు అవకాశం ఇవ్వాలని కోరారు. దీంతో 16న విచారణకు రావాలంటూ ఈడీ అధికారులు కేటీఆర్‌కు నోటీసులు ఇచ్చారు. ఈ నేపథ్యంలో ఆయన విచారణకు హాజరయ్యారు. అంతకుముందు.. ఫార్ములా-ఈ కార్ రేస్‌ను తెలంగాణకు తీసుకువచ్చి ప్రపంచపటంలో హైదరాబాద్ నగరాన్ని నిలపడం మంత్రిగా తాను తీసుకున్న గొప్ప నిర్ణయాల్లో ఒకటిగా నిలుస్తుందంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు. 'ఫార్ములా రేసు సందర్భంగా అంతర్జాతీయ రేసర్లు, ఈ-మొబిలిటీ రంగానికి చెందిన ప్రముఖులు హైదరాబాద్ నగరాన్ని ప్రశంసలతో ముంచెత్తారు. ఎన్ని రకాల చిల్లర కేసులు, బురదజల్లే కార్యక్రమాలు, రాజకీయ వేధింపులకు పాల్పడినా ఈ రేసు ద్వారా సాధించిన విజయాలను తగ్గించలేవు.



### ఫార్ములా-ఈ కారు రేసు.. మంత్రిగా నేను తీసుకున్న
## గొప్ప నిర్ణయాల్లో ఒకటి

ఫార్ములా-ఈ కారు రేసును తెలంగాణకు తీసుకువచ్చి ప్రపంచపటంలో హైదరాబాద్ నగరాన్ని నిలపడం మంత్రిగా తాను తీసుకున్న గొప్ప నిర్ణయాల్లో ఒకటిగా నిలుస్తుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. 'ఫార్ములా-ఈ ఈ రేసు సందర్భంగా అంతర్జాతీయ రేసర్లు, ఈ-మొబిలిటీ రంగానికి చెందిన ప్రముఖులు హైదరాబాద్ నగరాన్ని ప్రశంసలతో ముంచెత్తారు. ఎన్ని రకాల చిల్లర కేసులు, బురదజల్లే కార్యక్రమాలు, రాజకీయ వేధింపులకు పాల్పడినా ఈ రేసు ద్వారా సాధించిన విజయాలను తగ్గించలేవు. మంత్రిగా ఉన్నా లేకున్నా బ్రాండ్ హైదరాబాద్‌ను పెంపొందించడమే ఎల్లవేళలా ముఖ్యమైన అంశంగా నేను భావిస్తాను. ఫార్ములా-ఈ రేసు హైదరాబాద్ నగరాన్ని అంతర్జాతీయ క్రీడా పటంలో నిలిపింది. ఇలాంటి గొప్ప కార్యక్రమాన్ని నిర్వహించేందుకు విజన్, నిబద్ధత, హైదరాబాద్ నగరం అంటే అమితమైన ప్రేమ ఉండాలి. అందుకే ఒక విషయాన్ని స్పష్టం చేస్తున్నా.. రాష్ట్ర ప్రభుత్వం పంపిన రూ.46 కోట్లు ఫార్ములా-ఈ సంస్థకు అత్యంత పారదర్శకంగా బదిలీ చేయడం జరిగింది. కేవలం బ్యాంకు లావాదేవీగా స్పష్టమైన రికార్డు ఉంది. ఒక్క రూపాయి కూడా వృధా కాలేదు. ప్రతి నయా పైసాకూ లెక్క ఉంది. మరి అలాంటప్పుడు ఇందులో అవినీతి, మనీలాండరింగ్ ఎక్కడ ఉంది?. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్న అసంబద్ధమైన రేసు రద్దు నిర్ణయం వల్లే రాష్ట్ర ఖజానాకు నష్టం వాటిల్లింది. ఎలాంటి తప్పు లేకున్నా కేవలం రాజకీయ వేధింపుల కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం కోర్టు కేసుల విచారణ పేరుతో ఈ అంశాన్ని లాగుతున్నది. కచ్చితంగా ఈ అంశంలో నిజమే గెలుస్తుంది. ఇదే అంశాన్ని రాష్ట్ర ప్రజలు, కోర్టులు కూడా త్వరలో తెలుసుకుంటాయి. అప్పటిదాకా న్యాయం కోసం మా పోరాటం కొనసాగుతూనే ఉంటుంది' అంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు.



## ఇస్రో మరో ఘనత.. స్పేడెక్స్ డాకింగ్ విజయవంతం

భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ మరో ఘనత సాధించింది. ఇస్రో చేపట్టిన స్పేడెక్స్ మిషన్‌లో వ్యోమనౌకల అనుసంధాన ప్రక్రియ ఎట్టకేలకు పూర్తైంది. ఇప్పటికే మూడు సార్లు వాయిదా పడిన డాకింగ్ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేసినట్లు ఇస్రో వర్గాలు తాజాగా వెల్లడించాయి. ఇస్రో 2024 డిసెంబర్ 30న రాత్రి 10:00:15 గంటలకు శ్రీహరికోటలోని సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రం నుంచి స్పేస్ డాకింగ్ ఎక్స్‌పెరిమెంట్ (స్పేడెక్స్) ప్రయోగాన్ని చేపట్టిన విషయం తెలిసిందే. ఈ మిషన్‌లో భాగంగా శాస్త్రవేత్తలు PSLV-C60 ద్వారా SDX01 (ఛేజర్), SDX02 (టార్గెట్) అనే రెండు శాటిలైట్లను అంతరిక్షంలోకి పంపించారు. ఈ శాటిలైట్లను PSLV-C60 విజయవంతగా నిర్ణీత కక్ష్యలోకి ప్రవేశపెట్టింది. అనంతరం SDX01 (ఛేజర్), SDX02 (టార్గెట్) ఉపగ్రహాలను రోదసిలో డాకింగ్ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేశారు. ఈ విజయంతో స్పేస్ డాకింగ్ సాధించిన 4వ దేశంగా భారత్ అవతరించింది. ఈ విషయాన్ని ఇస్రో ఎక్స్ వేదికగా ప్రకటించింది.